# ఓ మల్లి కథ

★



రచన :
శ్రీ యస్. టి. రామానుజా చార్యులు.

( గత సంచిక తరువాయి )

‘ఆలా సేస్తావనే నీకు, స్తంభానికి జట్టుకట్టాం’ అన్నాడు మల్లన్న.

‘ఒరేయ్ నమ్మక ద్రోహుల్లారా! మీ కల్లి బొల్లి కబుర్లు నమ్మి నా పండంటి సంసారాన్ని మట్టిపాలు సేసుకున్నానురా, మీతో సావాసం సేసి పూర్తిగా సెడిపోయానురా. దేవుడి లాంటి పూజారిబాబు మాటలు అరదం సేసుకోలేదురా, ఆ దేవుడు అప్పుడే సెప్పేడురా! దేవత లాంటి మల్లిని నానా బాధలు పెట్టానురా’ పశ్చాత్తాప పడసాగాడు రామిగాడు.

‘అందుకే దొరా! మేం మల్లికి సొరగం సూపెడతాం. అమాయకుడివి కాబట్టి నువ్వు బాధలు పెట్టినావు కాని మేం బాదలు పెట్టం’ అన్నాడు వికటంగా నవ్వుతూ.

‘వీల్లేదు, అలా జరడానికి వీల్లేదు’ గట్టిగా అరవ సాగాడు రామిగాడు.

‘ఆడితో మనకేటిరాపని. పిచ్చికుక్కలా ఆరవనీ’ అంటూ రంగన్న, మల్లన్నలు ఆ గది లోంచి బయట పడ్డారు.

* * *

ఆదుర్దాగా ఇంట్లో తిరుగసాగింది మల్లి, రామిగాడి రాకకోసం ఎదురు చూస్తోంది. కొడుకు ఒళ్ళు ముట్టుకు చూసింది.

‘అయ్యో! బగమంతుడా, నా కేటిదారి! మామ ఎప్పుడొస్తాడో ఏటో’ అని కొడుకును భుజాన వేసుకుంది. తలుపు తాళంవేసి డాక్టరు వద్దకు బయలుదేరింది.

ఆ ఊరి చివరన ఉన్న ధర్మాసుపత్రికి బయల్దేరింది మల్లి. అక్కడికి వెళ్ళాలంటే పాడుపడిన గుడి పక్క నుంచే వెళ్ళాలి. తలవంచుకొని గబ

గబ అడుగు లేస్తోంది మల్లి, ఎదురుగా రెండు జతల కాళ్ళు కనబడే సరికి తలెత్తి చూసింది. ఎదురుగా రంగన్న, మల్లన్నలు. వాళ్ళిద్దర్ని చూసేసరికి అప్పటి సంగతి జ్ఞాపక మొచ్చింది మల్లికి. గతుక్కుమంది. అటూ ఇటూ చూసింది. ఎక్కడా జనసంచారం లేదు. చటుక్కున మల్లి చేతిలోంచి పిల్లాడిని లాక్కున్నాడు మల్లన్న, మల్లి చేతిని గట్టిగా పట్టుకొని బరబరా ఈడ్చుకు పోతున్నాడు రంగన్న, ఈ హఠాత్పరిణామానికి గట్టిగా అరిచింది మల్లి. గుడిలోనికి ఈడ్చుకు పోతున్నారు వారిద్దరూ.

చెరువులో గేదెలను కడుగుతున్న వెంకటి ఆ అరుపువిని ఇటు చూసాడు. రంగన్న, మల్లన్నలు మల్లిని, బాబును గుడిలోనికి ఈడ్చుకు పోవడం చూసి రామిగాడితో చెప్పడానికి తిరిగాడు. కనబడపోయేసరికి, ఏమీ తోచక మునసబుతో చూసిన సంగతంతా పూసగ్రుచ్చినట్లు చెప్పాడు. అదంతా విన్న మునసబు పది మంది రైతులను వెంటబెట్టుకొని గుడివేపు కదిలాడు వెంకటితో సహా.

♦ ♦ ♦

రామిగాడిని కట్టేసిన హాలులోనికి తీసుకొచ్చారు మల్లిని వాళ్ళిద్దరూ. హాలులో మూలగా ఉన్న టేబిల్‌పై మల్లి కొడుకును పడుకోబెట్టారు. రామిగాడి పరిస్థితిని చూసి బావురుమంది మల్లి.

'మావా! ఈసచ్చినోల్లు నిన్నుకట్టేసారా' అని ఏడవసాగింది.

'ఏడవకే మల్లి, ఇదంతా నాను కోరిసేసుకున్న పాపమే. ఊల్లతో సేసిన సాహాస ఫలి




ఎల్. పి. సి. మోనోబ్లాకు రెండు స్టేజి డీప్ వెల్

- జెట్ పంపులు -

రెండుస్టేజి పంపులు ఎక్కువగా అతిప్రెషర్‌లో సాధారణ జెట్ పంపుకన్నా నీళ్ళ నందించును.

ఎంత లోతైన బావినుంచి అయినా సరే మా మోనోబ్లాకు జెట్ పంపు సెట్టులు అతిసులువుగా మీకు నీళ్ళు అందించును.

½ H.P. నుంచి 5 H.P. వరకు దొరకును.

—————: వివరములకు :—————

Grams: "NAIDUBROS" Phone: Office: 24997 Works; 22757

THE EL-P-EM INDUSTRIALS

393, Mettupalayam Road (P.B. No. 1053) COIMBATORE-641002

--: SALES BRANCHES :--

112, Zeera, Secunderabad - 3.

13/85, Jayachamarajendra Road, Bangalore - 2.

10, Municipal Market Building, Kokkalai, Trichur - 1.

తమే, నావల్ల నీకు కష్టాలే తప్ప సుఖం నేదే. నన్ను భగవంతుడు కూడా సెమించడే' అంటు బాధ పడసాగాడు.

రంగడి చేతిని విడిపించుకుని పరుగెత్తింది రామిగాడి దగ్గరకి మల్లి, తాళ్ళు విప్పబోయింది. అది చూసి మల్లన్న 'ఒసేమల్లీ ఒకంతట ఇప్ప లేవే ఆముళ్ళు, అంత గట్టిగా ఏసేమే' అంటూ వికటంగా నవ్వాడు.

'ఏటిరా కూసా వుపిరికి నాయాలా, నేను కదలలేని స్థితిలో ఉన్నానని దాన్ని 'ఒసే, గిసే' అంటావురా, పల్లు రాలగొడతాను జాగ్రత్త' కోపంగా అన్నాడు రామిగాడు.

'ఓసోస్ పల్లు రాలగొడతావా, రాలగొట్టు చూద్దాం' అంటూ రామిగాడి పొట్టలో ఒక గుద్దుగుద్దేసరికి వాడు 'అబ్బా' అంటూ మూలి గాడు 'సాలా ఇంకా కావాలా' అంటూ చెయ్యెత్తబోయాడు. ఇంక సహించలేక పోయింది మల్లి, ఆదవడా, ఈదవడా పడపడా చేసింది. దాంతో మల్లన్న కోపంతో వెర్రెక్కి పోయాడు.

'ఏటే నామీదే సెయ్యిసేసుకుంటావా? సెయ్యిసేసుకుని సుకంగా బతగ్గలవా' అంటూ రెండు చేతులతోను గట్టిగా పట్టుకొని గుండెల కదుముకుంటున్నాడు మల్లిని అది చూసాడు రంగన్న పరుగెత్తికొని వచ్చి మల్లన్న చేతిలో ఉన్న మల్లిని మూలనున్న చాపపై పడవేసాడు. మల్లిని అనుభవించాలని ఇద్దరూ తాపత్రయ పడుతున్నారు

ఆసమయంలో బయట తలుపులు విరిగిన చప్పుడైంది. బిలబిలమంటూ కర్రలు పట్టుకొని అందరూ లోపలి కొచ్చారు. రంగన్న, మల్లన్న

బపితా వారి ...
ప్రత్యేక తయారింపులు
• సీఫోర్, • మాస్త్రీ,
• రావ్ టూ • సెలెక్ట్ ఒన్
• డట్ సెలెక్షన్.
ఇవే మా ప్రత్యేక తయారింపులైన
జెట్టీలు – బనియన్లు
: తయారించువారు :
Phone: 22909
BAPITHA KNITTERS
Tirupur - 638 602

లను పట్టుకుని తాళ్ళతో కట్టేసారు. కొందరు రామిగాడిని కట్టిన తాళ్ళను విప్పి విడిపించారు మునసబుకు రామిగాడు కృతజ్ఞతలు తెలుపు కున్నాడు. అప్పుడాయన, 'ఒరేయ్ రామిగా! ఈ వెంకటి చూడకపోతే నిన్ను దేవుడుకూడా కాపాడలేడు. కాని ఇకముందైనా మంచి, చెడు లను తెలుసుకుని బ్రతుకుతే జీవితం మల్లె పాన్పు అవుతుంది. లేకపోతే ఇలాంటి ముళ్ళకంపలే కాళ్ళకు అడ్డుపడుతుంటాయి మందలించే ధోర ణిలో చెప్పారు మునసబు.

'నిజమే మునసబు బాబూ! పూజారిబాబు అప్పుడే సెప్పినారు. ఇనకున్నాను. అందుకే అనుభవించాను' అన్నాడు పశ్చాత్తాపంతో.

'సరే ఇప్పుడవన్నీ ఎందుకు? మీరు డాక్టరు దగ్గరకు వెళ్ళండి, మేం వీళ్ళని పోలీస్ స్టేషను తీసు కెళ్తాం' అన్నారు మునసబు.

'అలాగే బాబయ్యా' అని నమస్కరించి కొడుకు నెత్తుకుని మల్లితో సహా ఆస్పత్రి దారి పట్టాడు రామిగాడు.

(సంపూర్ణం)